# కరీంనగర్ వాసులకు
# గుడ్ న్యూస్..





**కరీంనగర్:-నవభూమి:** వాసులకు గుడ్ న్యూస్.. నగరంలో మల్టీపర్పస్ పార్క్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. సిటీ నడిబొడ్డున ఉన్న ఈ పార్కులో మ్యూజికల్ ఫౌంటైన్ హైలెట్‌గా నిలవనుంది. రాత్రి వేళల్లో సౌండ్ చేస్తూ.. మిరిమిట్లు గొలిపే ఫౌంటైన్ ట్రయల్‌రన్ కూడా సక్సెస్ అయింది. కరీంనగర్ పట్టణంలోని మల్టీపర్పస్ పార్క్ పనులు తుది దశకు చేరుకున్నాయి. స్మార్ట్ సిటీలో ఆరెకరాల విస్తీర్ణంలో అత్యాధునిక హంగులతో పార్కు పనులను చేపడుతున్నారు. సాయంత్రం వేళ కొత్తదనం కోరుకునే ఉద్యోగులకు, నగర వాసులు ఒక అద్భుతమైన వాతావరణంలో కుటుంబసభ్యులతో గడిపేలా ఈ పార్కును అభివృద్ధి చేస్తున్నారు. నగరం నడిమధ్యలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ పార్క్‌ను త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు.కాగా కరీంనగర్‌లోని మల్టీపర్పస్ పార్కు పనులు తుది దశకు చేరుకున్నాయి. ఆరు ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక హంగులతో పార్కు పనులు చేపడుతున్నారు. నవంబరులో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన పార్కులో పనులను పర్యవేక్షించి మ్యూజికల్ వాటర్ ఫౌంటేన్ ట్రయల్ రన్‌ను పరిశీలించారు. రంగురంగులతో మిరిమిట్లు కొల్పడమే కాకుండా చక్కటి మ్యూజిక్‌తో ఏర్పాటు చేసిన వాటర్ పౌంటన్ ట్రయల్ రన్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు అందమైన ఆహ్లాదకరమైన పార్కును అందించాలనే లక్ష్యంతో మల్టీపర్పస్ పార్కును అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పార్కు పనులతోపాటు చారిత్రక కట్టడమైన ఓల్డ్ హైస్కూల్ భవనాన్ని ఆధునీకరించి కలరింగ్, లైటింగ్ సిస్టమ్‌తో చారిత్రక చిహ్నంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. పార్కుకు వచ్చే సందర్శకుల కోసం ఫుడ్ స్టాల్స్, వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నామని, పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. నవం బరులో పార్కును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

## కార్తిక మాసం..పరమ పవిత్రం






# నవభూమి కరీంనగర్

అనుబంధం

02 నవంబర్,2024 శనివారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


## కేటీఆర్ పాదయాత్రపై
# బండి సంజయ్ రియాక్షన్



**కరీంనగర్, -నవభూమి:** పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%దీ=ూ ఔశీతీఎఱఅస్త్ర ూతీవంఱనవత్ ఖు=%) ప్రకటించారు. అయితే కేటీఆర్ పాదయాత్ర వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ (%ఖఅఱశీఅ వీఱఅఱర్‌వతీ ధీఖఅఎఱ ూఖఅయిఖఎ%) స్పందిస్తూ ఆయనపై విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా మండిపడ్డారు బండి సంజయ్. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తా అనడానికి సిగ్గు ఉండాలన్నారు. ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తా అంటున్నవ్ కేటీఆర్ అని ప్రశ్నించారు. "మేం పాదయాత్ర చేస్తే దాడులు చేశారు. ముందు కేసీఆర్‌ను ఫామ్ హౌస్ నుంచి బయటకు రమ్మను. తాగి, తింటూ కేసీఆర్ ఎంజాయ్ చేస్తున్నాడు. నాయకుడు లేని నావ బీఆర్ఎస్. కేటీఆర్‌ను జనం ఛీధరించుకుంటున్నారు" అంటూ వ్యాఖ్యలు చేశారు.ఆరు గ్యారంటీలను అమలు చేశామని పాదయాత్ర చేసే దమ్ము కాంగ్రెస్కు ఉందా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఉందో లేదో తెల్వదని. బోనస్ ఇస్తారో లేదో చెప్పరని మండిపడ్డారు. 29 జీవోను రద్దు చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఏడాది పాలనలో ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం రద్దు చేస్తున్నారన్నారు. దీపావళికి ఏవో బాంబులన్నారని.. ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే.. స్కాములన్నీ ఏమయ్యాయో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.కేటీఆర్ పాదయాత్ర..కాగా.. తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఆయన చెబుతున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రజలతో కేటీఆర్ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రజలతో సంభాషించారు కేటీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంగా మారిందని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ ఢిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాణ కోలుకోవడం అసాధ్యమని చెప్పుకొచ్చారు. ప్రజల పక్షాన కోట్లాడడమే ప్రస్తుత తన ముందున్న బాధ్యత అని తెలిపారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయి పాదయాత్రను నిర్వహిస్తానని ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని.. పార్టీకి మార్గదర్శనం చేస్తున్నారని తెలిపారు. పార్టీ నేతలపై వేధింపులు, అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పనిచేస్తున్నారని కేటీఆర్ కొనియాడారు.

## బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాల వెల్లడి

**కమాన్‌పూర్–నవభూమి:** అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.జీఎం మాట్లాడుతూ అక్టోబర్ నెలలో ఆర్.జి-3 ఏరియాకు నిర్దేశించిన 4.39 లక్షల టన్నుల లక్ష్యానికి 5.22 లక్షల టన్నులతో 119 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు. నిర్దేశించిన 42.70 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి 37.65 లక్షల క్యూబిక్ మీటర్లతో 88 శాతం వెలికి తీయడం జరిగిందన్నారు. 6.04 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అక్టోబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.19 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.46 లక్షల టన్నులతో 112 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.20 లక్షల టన్నుల లక్ష్యానికి 2.76 లక్షల టన్నులతో 126 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. కృషి చేసిన ఉద్యోగులందరికి అభినందనలు తెలియజేశారు.ఏపీఏ ఏరియా వివరాలు అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. జీఎం మాట్లాడుతూ.. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి అక్టోబర్ నెలలో నిర్దేశించిన 0.08 లక్షల టన్నుల లక్ష్యానికి 0.26 లక్షల టన్నులతో 315 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.16 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు.

## నేడు దీపావళి



**కరీంనగర్ –నవభూమి:** దీపావళి పండుగను జిల్లా వ్యాప్తంగా గురువారం జరుపుకోనున్నారు. ఈ సారి చతుర్దశి గురువారం మధ్యాహ్నం వరకు ఉండడంతో మంగళహారతులు, అనంతరం అమావాస్య వస్తుండటంతో అర్ధరాత్రి వరకు దీపావళి పూజలు చేసుకోవచ్చు. శుక్రవారం స్వాతీ నక్షత్రంతో కూడిన అమావాస్య ఉదయం వరకు ఉండడంతో దీపావళి పూజలు, వ్రతాలు జరుపుకోవాలని, పడిపోయిన, కొత్త, పంచకునే నోములు ఆచరించవచ్చని అర్చకులు చెబుతున్నారు.ఘనంగా ధన త్రయోదశిదీపావళి వేడుకల్లో తొలిఘట్టం ?ధనత్రయోదశి వేడుకను బుధవారం నగరవాసులు జరుపుకున్నారు. ధన్‌తేరాస్ నాడు బంగారం, వెండిని పిసరంతైనా కొనుగోలు చేసి పాత నగదు బిళ్లలకు కొత్త నగదును కల్పి పూజలు ప్రారంభించారు. బంగారు దుకాణాలు, జువెల్లరీ షాపుల్లో ఆభరణాలను, బంగారాన్ని ప్రజల స్థాయిలకు తగ్గట్టుగా సిద్ధంగా ఉంచారు. వస్త్ర, వ్యాపార, వాణిజ్య నిలయాలను, కార్యాలయాలను శుద్ధి చేసి రంగులు వేసి మామిడి తోరణాలు, పసుపు, కుంకుమలు, పూలు విద్యుద్దీపాలతో అలంకరించారు. పూజా మందిరాలు, దేవుడి పటాలను శుద్ధి చేసి అలంకారాలు చేశారు. గత సంవత్సరం ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా సుమారు మూడున్నర కోట్ల వ్యాపారం జరుగగా ఈ యేడు మాసాంతపు రోజులు కావడం, ధరలు పెరగడంతో పెద్దగా అమ్మకాలు సాగలేదు. ఈ యేడు రెండున్నర కోట్ల వరకు జరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యేకు బెదిరింపులు

**కరీంనగర్ –నవభూమి:** డబ్బుల కోసం ఓ వ్యక్తి ఏకంగా ఓ ఎమ్మెల్యేనే బెదిరించాడు. తాను అడిగినన్ని డబ్బులు ఇవ్వకుంటే.. మీ పిల్లలను అనాథలను చేస్తానంటూ వార్నింగ్ ఇచ్చాడు! దీంతో ఎమ్మెల్యే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారణ చేపట్టి ఆ నిందితుడిని గుర్తించారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు సెప్టెంబరు 28న మధ్యాహ్నం, అదే రోజు రాత్రి సమయాల్లో ం447886696497 నంబర్ నుంచి వాట్సాప్ కాల్ వచ్చింది. తనకు రూ.20 లక్షలు చెల్లించాలని.. లేకుంటే రాజకీయంగా అప్రతిష్ఠపాలు చేయడంతోపాటు మీ ఇద్దరు పిల్లలను అనాథలను చేస్తానని నిందితుడు ఆ కాల్‌లో బెదిరించాడు.దీంతో ఎమ్మెల్యే సెప్టెంబరు 29న కొత్తపల్లి పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు భారతీయ న్యాయ సంహిత 308, 351(3),(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. సైబర్ టెక్నాలజీ ఆధారంగా ఆ బెదిరింపు కాల్ విదేశాల నుంచి వచ్చినట్టు నిర్ధారణకు వచ్చారు.

# తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారిన అఘోరి ఇష్యూ

**మంచిర్యాల–నవభూమి:** గత కొన్ని రోజులుగా తెలంగాణలో అఘోరి అలియాస్ శ్రీనివాస్ విషయం హాట్ టాపిక్‌గా మారింది. సోషల్ మీడియాలో ఇప్పుడు అఘోరి వీడియోలు వైరల్ అవుతున్నాయి. దీంతో అఘోరి ఇంటి దగ్గర హైటెన్షన్ నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని నెన్నెల మండలం కుశ్నపల్లిలో అఘోరి అలియాస్ శ్రీనివాస్‌ను గృహ నిర్భంధంలో ఉంచారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో ఆత్మార్పణం చేసుకుంటానని అఘోరి ప్రకటించడంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. కుటుంబ సభ్యుల సంరక్షణలో ఉంచి పోలీసులు రెండంచెల బందోబస్తు నిర్వహిస్తున్నారు. అఘోరిని చూడటానికి పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలి వస్తున్నారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ కలిసిన అఘోరి తల్లిదండ్రులు బయట వ్యక్తులను గ్రామంలోకి పోలీసులు అనుమతించడం లేదు. బెల్లంపల్లిలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను అఘోరి అలియాస్ శ్రీనివాస్ తల్లిదండ్రులు కలిశారు. కొన్ని మీడియా సంస్థల వల్ల తాము ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. తమ ఇంటి వైపు మీడియా రాకుండా చూడాలని ఎమ్మెల్యేను కుటుంబ సభ్యులు కోరారు. అఘోరి ఆత్మార్పణం చేసుకోకుండా చూడాలని పోలీసులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అఘోరికి అవసరమైన భద్రత కలిపించాలని పోలీసులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశించారు.ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం..కాగా.. సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడిని ముంబైకి చెందిన సల్మాన్ సలీమ్ ఠాగూర్ అలియాస్ సల్మాన్ (30)గా గుర్తించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే దురుద్దేశంతో హైదరాబాద్ సదస్సుకు సల్మాన్



హాజరయ్యాడని, ఈ క్రమంలోనే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఈ సదస్సుకు 151 మంది వచ్చారని, వారికి నిర్వాహకులు హెూటల్లో వసతి కల్పించారని పోలీసుల విచారణలో తేలింది.పోలీసుల అదుపులో నిందితులు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 14న తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి గర్భగుడి తాళం పగులగొట్టాడు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. గుడిపైకి చేరుకొని పైన ఉన్న విగ్రహాన్ని పగులగొట్టడానికి యత్నించాడు. స్థానికుడు ఒకరు గమనించి ఆగంతకుడిని పట్టుకున్నాడు. ఈలోపు మరికొందరు స్థానికులు చేరుకొని ఆగ్రహావేశాలతో నిందితుడిపై దాడి చేశారు. స్థానిక మార్కెట్ పోలీసులకు నిందితుడిని అప్పగించారు. గాయాలపాలైన అతడిని పోలీసులు ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయించారు. ఆ తర్వాత విచారణ చేయగా అతను ముంబైకి చెందినవాడని, పేరు సల్మాన్, బీఈ (కంప్యూటర్స్) గ్రాడ్యుయేట్ అని తేలింది.

# కార్తిక మాసం.. పరమ పవిత్రం

**ధర్మపురి–నవభూమి:** కార్తికమాసం సందర్భంగా భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు చేసేందుకు పెద్దఎత్తున ధర్మపురిక్షేత్రానికి తరలి వస్తున్నారు.నవంబరు 2 నుంచి దేవస్థానంలో కార్తికమాసం ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వేకువజామున స్నానాలు చేసి, దీపాలను వదలడం వెనుక గొప్ప ఆరోగ్య సూత్రం ఉందని భక్తులు భావిస్తుంటారు. ఈసారి మహాలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో.. మహిళా భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశముంది.వేకువజామునే ఎందుకంటే..ఈ మాసంలో నదిలో దీపాలు వదలడానికి ప్రత్యేకత ఉంది. ధర్మపురి, కాళేశ్వరం, మంథనిలోని గోదావరి తీర ప్రాంతాల్లో వేకువజామున 4 గంటలకు ఉషఃకాలంలో నిద్రలేచి స్నానాలు ఆచరిస్తుంటారు. నదిలో వేకువజామున గొప్పదైన విద్యుత్ శక్తి నిండి ఉంటుంది. ఆ సమయంలో స్నానాలు చేస్తే వారి శరీరం కొత్త ఉత్తేజాన్ని పొందుతుందని నమ్మకం.ఉసిరి చెట్టు ప్రదక్షిణలకు ప్రత్యేకత కార్తికమాసంలో ధాత్రీ నారాయణుడిని కొలవడం ఆనవాయితీగా వస్తోంది. ధాత్రీ నారాయణుడంటే ఉసిరిక చెట్టు. మూలికాశాస్త్రంలో అద్భుత శక్తి గల వృక్షంగా ఉసిరికచెట్టుకు పేరు ఉంది. చెట్టు ప్రాంతంలో పూజలు, ప్రదక్షిణలు చేయడంలో చెట్టు గాలిలోని 'సీ' విటమిన్ శరీరానికి లభిస్తుంది. ఆవునెయ్యితో వెలిగించిన దీపంతో ఆ కిరణాలు శరీరానికి సోకి చైతన్యవంతమైన కాంతులు వెదజల్లుతాయని చెబుతుంటారు.శివకేశవులకు ప్రీతికరం 'న కార్తీక సమో మాసో, నకృతేన సమం యుగం! నవేద సంద్రుశం శాస్త్రం, న తీర్థం గంగయా సమమ్' అన్న పురాణ వచనం ప్రకారం కార్తికమాసంతో సమానమైన నెల, కృతయుగంతో సరియైన యుగం, వేద సమానమైన శాస్త్రం, గంగా సమానమైన తీర్థం లేవని తెలుస్తోంది. శివకేశవులిద్దరికీ ప్రీతికరమైన మాసంగా పురాణాల్లో ఉంది. ఉమ్మడి జిల్లాలోని ధర్మపురి, వేములవాడ, కొండగట్టు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కార్తీక కాంతులు వెలుగును ప్రసరింపజేస్తున్నాయి. బ్రహ్మపుష్కరిణిలో ఈసారి చంద్రగ్రహణం సందర్భంగా కార్తీక పౌర్ణమికి ఒకరోజు ముందు పంచ సహస్ర దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.నదిలో వసతులు కల్పించాలి ధర్మపురి గోదావరిలో స్నానాలు చేసేందుకు భక్తులు తరలి వస్తుంటారు. అయితే కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉంటోంది. ఎక్కడి చెత్తను అక్కడే పడేస్తున్నారు. నది తీరంలో బట్టలు మార్చుకునేందుకు తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేయడం లేదు. రాత్రివేళలో సంతోషిమాతా మెట్ల వద్ద చీకటిగా ఉంటోంది.నదీ స్నానం.. కోటి యజ్ఞ ఫలం–శ్రీనివాసాచార్యులు, అర్చకులు, ధర్మపురి దేవస్థానం ఈ మాసంలో నదిలో స్నానం, దీపదానం, శివ, కేశవులను దర్శించుకోవాలి. కార్తీక పౌర్ణమి రోజున నదీ స్నానం ఆచరిస్తే కోటి యజ్ఞ ఫలాన్ని పొందుతారు. ఉసిరితో కూడిన దీపదానం మహిళలకు సౌభాగ్యాన్ని కలిగిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.



